


# మనం



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, జనగాం,మహబూబాబాద్

ఆదివారం | 27 ఏప్రిల్ | 2025 | పేజీలు - 10





# భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకి విచ్చేస్తున్న ప్రజలందరికి

# స్వాగతం – సుస్వాగతం

- పరిపాటి శ్రీనివాసరెడ్డి




# నేడు జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.



పర్వతగిరి, ఏప్రిల్ 26, (మనం న్యూస్ ) : ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నేడు జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పర్వతగిరి మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని, ఊరు,వాడ గులాబీ జెండా ఎగురవేస్తూ జై తెలంగాణ, కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ సైన్యంలా కదిలి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ దాసారపు. ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని ఎన్నో ఏళ్లుగా పాలించిన తెలుగుదేశం పార్టీ,  కాంగ్రెస్ పార్టీ,మన తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకపోవడం వల్లనే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ రాష్ట్రాన్నీ తెచ్చి ఈ తెలంగాణ రాష్ట్రానికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్న మాట వాస్తవమని  మనందరికీ తెలుసని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జిల్లాలను , మండలాలను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ అధికారులు ఉండేలా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు, వారి కుటుంబానికే దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.మన రాష్ట్రా అభివృద్ధి కొరకు మనం మళ్లీ బిఆర్ఎస్ పార్టీనీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందడానికి  అవకాశం ఉంటుందని అందుకు మనం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు మన పార్టీగా, మన ఇంటి పార్టీగా భావించి ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కోరారు.




# ముదిరాజ్ లను బిసీ (ఎ)లు మార్చాలంటూ ముదిరాజ్ ల ఆత్మగౌరవ పాదయాత్ర..



నర్సంపేట,ఏప్రిల్26(మనం  న్యూస్): ఎన్నో ఏళ్ల నుంచి ముదిరాజ్ లు తమ న్యాయమైన బి సి డి నుంచి బి సి ఏ మార్చాలని కోరుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు స్పదించడం లేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఏ గా గుర్తించాలంటూ ముదిరాజ్ తెలంగాణ ఆత్మగౌరవ పాదయాత్ర చేపట్టారు. నర్సంపేట పట్టణంలో శనివారం తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజు అధ్యక్షతన పాదయాత్ర ప్రారంభించారు.తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుజ్ లను బిసి డి నుండి బీసీ ఏ కు మార్చాలని గత 45 సంవత్సరాల నుండి ఉద్యమం చేస్తూనే ఉన్నామని, కానీ గత ప్రభుత్వాల వైఫల్యం ఇందుకు నిదర్శనం మన్నారు.  ముదిరాజ్ బిడ్డలు ఎంతో చదువుకున్న ఫలితం రావడం లేదుని యువరాజు ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ముదిరాజులకు సంవత్సరానికి 1000 కోట్లు బడ్జెట్ కేటాయించి 75% శాతం సబ్సిడీ అర్హులైన ముదిరాజులకు అందజేసి ఆదుకోవాలని యువరాజ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం దీనిని వెంటనే అమలు చేయాలని లేనిచో రాబోయే రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని దారం యువరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో  కుల పెద్దలు కొక్కు రామ్ రాజ్, ఇప్ప సదానందం, వీరబోయిన సాంబయ్య, చింతకాయల సాంబయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు సున్నపు బిక్షపతి, కొక్కు రాజమౌళి, సదానందం,  కొక్కు జంపయ్య ,కంకణాల రాజు, కొక్కు పైడి, వీరబోయిన శ్రీనివాస్, నర్ర రవి, పెండ్యాల శ్రీనివాస్, సున్నపు ఐలయ్య తదితరులు కుల పెద్ద మనుషులు, మత్స్యశాఖ నాయకులు యువకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించేలా

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ

- రజతోత్సవ సభతో అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు.
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాట శ్రీనివాస్ రెడ్డి.



రాయపర్తి, ఏప్రిల్ 26(మనం న్యూస్) : ప్రపంచం గర్వించేలా ఎల్కతుర్తి లో ఈ నెల 27 న 25 వసంతాల రజతోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందనీ,సభకు బి ఆర్ ఎస్ శ్రేణులు చీమల దండుల భారీగా తరలి రావాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రజతోత్సవ సభకు తరలి రావాలని కోరుతూ శనివారం మండలంలోని మైలారం గ్రామం నుండి బైక్ , కారు ర్యాలి ప్రారంభించి మండలంలోని అన్ని గ్రామాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రజతోత్సవ సభ తో అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు పుడుతోందని అన్నారు.రాష్ట్రంలో నియంత పాలనా కొనసాగుతుందని అన్నారు.అనాతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని,ప్రస్తుతం ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. కని విని ఎరుగని రీతిలో రజతోత్సవ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు,రైతులు,మహిళలు స్వచ్ఛందంగా తరలి వచ్చి జయప్రదం చేయాలని అన్నారు. ఈ సభతో రాష్ట్రంలో పెను మార్పులు సంభవించబోతున్నాయని అన్నారు.త్వరలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,పూస మధు, తాళ్ళపల్లి సంతోష్ గౌడ్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,గారే నర్సయ్య,ఐత రా%శీ%చందర్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి,అమ్మి రెడ్డి,వంగాల నర్సయ్య,చందు రాము యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**-కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్**

పర్వతగిరి, ఏప్రిల్ 26 ( మనం న్యూస్): పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం కెవిపిఎస్ (కుల వివక్షత పోరాట సంఘం) జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ మాట్లాడుతూ నిన్న అన్నారం షరీఫ్ లో దళిత మహిళ అయినటువంటి ఒగ్గు కౌశల్య వైఫ్ ఆఫ్ ముత్తయ్య, మీరు షావలి బాబా దర్గా సమీపంలో రేకుల షెడ్డు వద్ద కొబ్బరికాయలు ,జెండాలు గత 15 సంవత్సరాలుగా చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు ఇది చూసి ఓర్వలేక నిన్న శుక్రవారం నాడు ఇదే గ్రామానికి చెందిన ఎండి రహీం నిషా బేగం వైఫ్ ఆఫ్ ఎండి గౌస్, మరియు ఎండి సర్మిన్ వైఫ్ ఆఫ్ కాజా పాషా, అనువారు కౌశల్య పై దాడి చేయడం మాదిగ లంజా అంటూ దుర్భాషలాడడం ఆమె అమ్ముకునే కొబ్బరికాయలు, జెండాలు, బచ్చి సాలు, చిలుకలు, పేలాలు, మొత్తం కిందపడేసి మాదిగ దాన అంటూ నువ్విక్కడ అమ్మకూడదు , అంటూ ఆమెపై దాడి చేశారు , వచ్చిన భక్తులతో ఇది మాదిగ ది దీని దగ్గర ఎవరు కొనవద్దు అంటూ అనేక రకాలుగా ఆమెపై దాడి చేశారు , ఇలాంటి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి బాధితులపై చర్యలు తీసుకోవాలని కౌశలకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు నకరికంటి రామచందర్, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు గడ్డం యాకయ్య మరియు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు



# చలో ఎల్కతుర్తి..!

- గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండాను ఎగురవేద్దాం..
- ఊరు వాడ ఉప్పెనలా కదులుదాం..
- తెలంగాణ వాదాన్ని నలుదిక్కుల వినిపిద్దాం...
- చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్..



రేగొండ,( మొగుళ్ళపల్లి )ఏప్రి ల్ 26, (మనం న్యూస్): ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి..ఊరు వాడ ఉప్పెనెలా కదిలి..తెలంగాణ వాదాన్ని నలుదిక్కుల వినిపించేందుకై..చలో ఎల్కతుర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గులాబీ సైనికులు కృషి చేయాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ బీఆర్ఎస్ నాయకత్వానికి పిలుపునిచ్చారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామం ప్రజలు నుండి అధిక సంఖ్యలో వచ్చేట్లుగా చూడాలని, టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, బీఆర్ఎస్ రజతోత్సవ సభను కనీ విని ఎరుగని రీతిలో విజయవంతం చేసి, రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఈ సభ ద్వారా సంకేతాలు పంపించాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

# రైతులకు మద్దతు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు



ఖానాపురం ఏప్రిల్ 26 (మనం న్యూస్ ) : రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఎంఏసీఎస్ కి చెందిన కాకతీయ రైతు సంఘం , అయోధ్యనగర్ గ్రామంలో ఎంఏ సీఎస్ అయోధ్య నగర్ రైతు సంఘల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కొనుగోలు కేంద్రాలను రవీందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల మద్దతు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోని , ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు. అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ఏఎంసీ డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి , అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య కదులు సమ్మయ్య బొంపల్లి అనిల్ రావు పెండ్లి కొంత%శీ% రాజు సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్ రావు ఇరుకు సాగర్ రావు ఎస్ సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునీందర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్ల మురళి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి సంజీవ బుర్ర మురళి బానోత్ మల్లేష్ బానోతు విజయ్ అలవాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీ బీసీ రాష్ట అధ్యక్షుడును ప్రకటించాలి



మల్హార్ మనం న్యూస్ ఏప్రిల్ 26. : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మ లహారావు మండలం కొయ్యూరు కేంద్రంలో జాతీయబీసీ సంఘం భూపాల్ పల్లి జిల్లా ఇన్చార్జి విజయ గిరి సమ్మయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలు అధికారం ఉండి బీసీలను అరగదొక్కింది 33% ఉన్న రిజర్వేషన్లు 23 శాతానికి తగ్గించారుబీసీలను మోసం చేసిన పార్టీ రేపు జరిగే పార్టీ ప్లీనరీ సమావేశంలో 2028లో జరిగే ఎలక్షన్లో బీసీ ముఖ్యమంత్రి స్పష్టమైన వైఖరి ప్రకటించాలి ఎస్సీ ముఖ్యమంత్రి అని ప్రకటించి దళితులను మోసం చేశారు బీసీ ల ను మోసం చేస్తే బీసీ సంఘాలు బీసీ కుల సంఘాలు అందరూ ఒకటే బి ఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్తాం బి ఆర్ఎస్ పార్టీ స్థాపించిన నుండి ఇప్పటివరకు అగ్రకులాలో ఉంది రేపు జరిగే పార్టీ సమావేశంలో స్థానిక సంస్థలో 42 శాతం ఇస్తానని స్పష్టమైన వైఖరి ప్రకటించాలి కాంగ్రెస్ పార్టీ జనగణలో కులగన చేసి స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని స్పష్టమైన వైఖరి ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బీసీని నియమించారు

# జర్నలిస్టుల భద్రత చట్టం అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి

## -జాతీయ సమావేశంలో టీ.ఎస్.జే.యూ నేతలు.



మనం న్యూస్ భూపాలపల్లి ప్రతినిధి: దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు భద్ర చట్టం అమలు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ (ఇండియా) (ఎన్ యు జె ఐ)కార్యవర్గ సమావేశంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ప్రతినిధులు సూచించారు.రాజస్థాన్ రాష్ట్రంలోని బికనేర్ పట్టణంలో ఈనెల 26,27 తేదీలలో ఎన్ యు జె (ఐ)జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి.ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షత వహించారు.ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ,జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ పాల్గొనగా టిఎస్ జేయు తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ లు మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టులో గత దశాబ్ద కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిఎస్ జెయు ఆధ్వర్యంలో పలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విధి నిర్వహణలో భాగంగా అనేకమంది జర్నలిస్టులు దాడులకు గురవుతున్నారని వివరించారు.దీంతో జర్నలిస్టులకు భద్రత కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో ఉంచుకొని జర్నలిస్టుల భద్రతా చట్టాన్ని పక్కాగా రూపొందించి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాల కోసం ప్రత్యేక పథకాలను రూపొందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం ,ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో టిఎస్ జేయూ సభ్యులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ ను యూనియన్ నిధుల ద్వారా అందజేస్తున్నట్లు తెలుపడంతో సభ్యులు అభినందించారు.కేంద్ర ప్రభుత్వం రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి నిభందనలు లేకుండా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక పథకానికి రూపకల్పన చేయాలని కోరారు.ఇందుకోసం ఎన్.యూ. జె(ఐ) ఆధ్వర్యంలో పోరాటానికి రూపకల్పన చేయాలని సూచించారు.అనంతరం జాతీయ అధ్యక్ష, కార్యదర్శులకు మెమోరాండం అందజేశారు.ఈ సమావేశంలో దేశంలోని 29 రాష్ట్రాల ఎన్ యు జె (ఐ) ప్రతినిధులు,ఆయా రాష్ట్రాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి..

## - నేరెళ్ల రామకృష్ణ గౌడ్.



టేకుమట్ల, ఏప్రిల్ 26, మనం న్యూస్: ఉమ్మడి వరంగల్ కరీంనగర్ సరిహద్దు జిల్లాల మధ్యలోని ఎలుకతుర్తి వద్ద ఆదివారం 27న జరిగే బిఆర్ఎస్ 25 వ ఆవిర్భావ రజతోత్సవ సభకు టేకుమట్ల మండలం నుంచి యువకులు, ఉద్యమకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టేకుమట్ల బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో, రాష్ట్ర అభివృద్ధిలో తెలంగాణ ఉద్యమ పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ పాత్ర మర–ువలేని దని, ప్రతి ఇంటికి కెసిఆర్ సంక్షేమ అందించినట్లు గుర్తు చేస్తూ, ప్రతి ఇంటి నుంచి ఒకరు కేసీఆర్ సభకు రావాలని కోరారు. మళ్లీ రాబోయేది తెలంగాణ పార్టీ యే అని త్వరలోనే తెలంగాణకు మంచి రోజులు వస్తాయని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు.

# నేడు జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.

- ఊరు వాడ ఉప్పెనల కదలాలి.
- గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలి రావాలి.
- బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారపు. శ్రీనివాస్.



టేకుమట్ల, ఏప్రిల్ 26, మనం న్యూస్: ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నేడు జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామం నుండి ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని, ఊరు,వాడ గులాబీ జెండా ఎగురవేస్తూ జై తెలంగాణ, కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ సైన్యంలా కదిలి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని గర్మిళ్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసారపు. శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని ఎన్నో ఏళ్లుగా పాలించిన తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ,మన తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకపోవడం వల్లనే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ రాష్ట్రాన్నీ తెచ్చి ఈ తెలంగాణ రాష్ట్రానికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్న మాట వాస్తవమని మనందరికీ తెలుసని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జిల్లాలను , మండలాలను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ అధికారులు ఉండేలా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు, వారి కుటుంబానికే దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.మన రాష్ట్ర అభివృద్ధి కొరకు మనం మళ్లీ బిఆర్ఎస్ పార్టీనీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని అందుకు మనం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు మన పార్టీగా, మన ఇంటి పార్టీగా భావించి ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఏఐటీయూసీ ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీగా దాసరి శ్రీనివాస్



మనం న్యూస్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి కాలరీన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ భూపాలపల్లి ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీగా దాసరి శ్రీనివాసు ను నూతనంగా ఎన్నుకున్నారు. స్థానిక ఏఐటియుసి కొమురయ్య భవన్లో జరిగిన ఏరియా వర్క్ షాప్ లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అబ్దుల్ ఖాదర్, ఎలక్ట్రీషన్ సేఫ్టీ కమిటీ మెంబర్లుగా జి కొమురయ్య వెల్డర్ రమేష్, ఎలక్ట్రీషన్ పిల్లి రవి, ఫిట్టర్ వర్క్ కమిటీగా కరుణాకర్, ఆటో మెకానిక్ జి శ్రీనివాస్, టర్నర్ గరిగ రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి శ్రీనివాస్, ఏం విజేందర్, ఏరియా టెక్నీషియన్ ఇంచార్జ్ ఏం రవికుమార్ పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



మనం న్యూస్ కాటారం ఏప్రిల్ 26: కాటారం మండలంలోని దామరకుంట గ్రామపంచాయతీ పరిధిలోనీ లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ వీణ హాజరయ్యారు. విద్యార్థులకు ప్రతిభ కార్డులను అందించడంతోపాటు తల్లులకు చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వీణ మాట్లాడుతూ పరిసరాలలో దొరికే తాజా ఆకుకూరలు, కూరగాయలు తినాలని, పోషక విలువలు కలిగిన ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాలలోపు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి సూచించారు. రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన పిల్లలను పూర్వ ప్రాథమిక విద్య అందించడం వలన శారీరక మానసిక అభివృద్ధి పెరుగుతుందని తెలిపారు. అంగన్వాడీలో ప్రీ స్కూల్ తో పాటు పిల్లలకు పోషకాహారంతో కూడిన ఆహారం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం విజయ, అంగన్వాడీ టీచర్ జయలక్ష్మి, ఆశ కార్యకర్త సంధ్యారాణి, ఆయా , గర్భిణీలు బాలింతలు బాలికలు తదితరు హాజరయ్యారు....

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ



మనం న్యూస్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పహల్గామ్ లో ఉగ్రవాదులు దాడిలో చనిపోయిన భారతీయులకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్తుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో టూరిస్ట్ లను టార్గెట్ చేసి భారతీయులపై విచక్షణ రహితంగా కాల్చి చంపిన ఉగ్రవాద సంస్థలను మట్టుబెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.శాంతియుతంగా ఉన్న భారతదేశంపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. స్థానిక కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పాకిస్తాన్, ఉగ్రవాద సంస్థలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్మీ రిక్రూట్మెంట్ నిర్వహించక మూడు సంవత్సరాలు గడుస్తుందని ఇప్పటికైనా ఆర్మీ బలగాలను పెంచాలని కోరారు. టూరిస్ట్ ప్రాంతాల్లో సెక్యూరిటీన్ని పెంచాలని కోరారు. మరోసారి ఉగ్రవాదులు దాడి చేయకుండా ప్రభుత్వం రక్షణ బలగాలతో చర్యలు చేపట్టాలని కోరారు.దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ లాంటి రిక్రూట్మెంట్ కాకుండా పాత పద్ధతిలోనే ఆర్మీ లోకి యువకులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాథరాజు సతీష్,నేరెళ్ల జోసెఫ్, జోగేష్, దొంతర అజయ్, మేడి శేఖర్, గోనెల తిరుపతి, పీక రవికాంత్, యాకుబ్ పాషా, శ్రీనివాస్, ఐలి శరత్,మంచినీళ్ల వైకుంఠం,రాజేందర్,పసునూటి మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్ట జిల్లా

## -కలెక్టర్ రాహుల్ శర్మ



మనం న్యూస్ భూపాలపల్లి ప్రతినిధి : భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం మహా ముత్తారం మండలం, బొర్ల గూడెం రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా నిర్వహించారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు భూ భారతి చట్టం ద్వారా రికార్డుల నిర్వహణ ఒక్కగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ కార్డు లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూధార్ కార్డు జారీ చేయనున్నారని తెలిపారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ చేసేందుకు అవకాశం లేదని సివిల్ కోర్టు కు వెళ్లాల్సిన అవసరం ఉండేదని, కానీ భూ భారతి చట్టంలో రెండెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత ఉంటుందని వివరించారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందుబాటులో ఉంటాయని, ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. భూ రికార్డుల నిర్వహణ ఉండటం వల్ల భూ లెక్కలు పక్కాగా అమలు చేయబడతాయని సూచించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి వేముకటేశ్వర్లు, తహసీల్దార్ అనిల్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాడుదాం

### -ఏఐఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం



నర్సంపేట ఏప్రిల్ 26(మనం న్యూస్ ) : కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్ బీజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా పోరాడుదామని ఏఐఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలో మెరుగు జనార్ధన్ అధ్యక్షతన జరిగిన కార్మికుల సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి సర్కార్ కార్మికులు అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు.అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు నికృష్టమైన జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపు నిచ్చారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వంఅనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను దేశ కార్మిక వర్గం నిర్వహిస్తుందని ఈ సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు,అన్ని తరగతుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. నేడు దేశంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో అమాయక గిరిజనులను, ప్రజలను కాల్చి చంపుతున్నారని, దేశ ఖనిజ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెట్టడానికి బిజెపి సర్కార్ పూనుకున్నదని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ గ్రీన్ హంట్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.దేశ సరిహద్దులలో ఉంచాల్సిన భద్రత దళాలను ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో ఆదివాసీ లు,మావోయిస్టులపై ఉపయోగించడం దుర్మార్గమని అన్నారు.కార్మిక వర్గం 139 వ మే డే ను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబు సాంబయ్య సూరయ్య రమేష్ రణధీర్ కుమార్ స్వామి కుమార్ వెంకన్న నరేష్ చంద్రయ్య రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా

### ఎమ్మెల్యే జీఎస్సార్



మనం న్యూస్ భూపాలపల్లి ప్రతినిధి : ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి రాత్రి వరకు భూపాలపల్లిలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో పాటు పలువురు ఎమ్మెల్యేలు రానున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి రేపటి మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నిరుద్యోగులు గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకునేలా పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, ఈ జాబ్ మేళా కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, ప్రతీ ఆరు నెలలకొకసారి జాబ్ మేళాను భూపాలపల్లిలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులు మొత్తం ఐదు సెట్లతో కూడిన విద్యార్హత సర్టిఫికెట్లతో రావాలని, ఎంపికైన అభ్యర్థులకు వివిధ కంపెనీలో నెలకు రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు వేతనం పొందవచ్చని టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ మేనేజ్మెంట్ కంపెనీ సీఈవో ప్రదీప్ రెడ్డి పిసిసి మెంబర్ చల్లూరి మధు ఇస్లావత్ దేవన్ పిప్పాల రాజేందర్ దాట్ల శ్రీనివాస్ బట్టు కరుణాకర్ సమ్మయ్య మహేందర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు పోసారు సైడ్ మొరం మరిచారు.

- అధికారుల ఆదేశాలని విస్మరిస్తున్న కాంట్రాక్టర్.
- రెండు వాహనాలు ఎదురైతే పొంచియున్న ప్రమాదం.
- ప్రమాదాలు జరిగినా స్పందించని సంబంధిత అధికారులు.



వర్ధన్నపేట,ఏప్రిల్ 26,(మనం ప్రతినిధి): వర్ధన్నపేట నుండి గుబ్బడి తండాకి వెళ్లే దారిలో నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సి సి నిర్మాణం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ సి సి రోడ్డు పోశాడు కానీ, సైడ్ మొరం పోయకపోవడంతో తండా వాసి ప్రమాధవషాత్తు సి సి రోడ్డు అదుపు తప్పి ఆసుపత్రి పాలయ్యాడు ఈ విషయం పలు పత్రికల్లో సైతం ప్రచురితమాయ్యాయి.ఆ దుర్గటన మరువకముందే మరోసారి ఎదురేదురుగా రెండు వాహనాలు వెళ్లుచున్న క్రమంలో సి సి రోడ్డు ప్రక్కన మొరం లేకపోవడంతో అదుపుతప్పిన ఆటో జారీపడిపోయింది.ఆటోలో ప్రయానిస్తున్న కొందరు కూలీలకు స్వల్ప గాయాలైనట్లు తండా వాసుల విశ్వసనీయ సమాచారం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సి సి రోడ్డుకి ఇరువైపులా మొరం పోయించి మరోసారి ప్రమాధాలు జరుగక ముందే తండా వాసులని ఆదుకోవాలని కోరుతున్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.

- - మాజీ ఎమ్మెల్యే రాజయ్య
- - గుండ్లసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య..



వేలేరు: ఏప్రిల్ 26 మనం న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహసభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య పిలుపునిచ్చారు. శనివారం వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గాదె ధర్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీ పై గెలిచి రూ.200 కోట్లకు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయాడని విమర్శించారు. కడియం శ్రీహరి కి దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ పై గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. ఆదివారం ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభకు గుండ్లసాగర్ గ్రామం నుండి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కోసం, తెలంగాణ రాష్ట్రం సంక్షేమం కోసం రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల ఇంచార్జి భూపతి రాజు కోఆర్డినేటర్ గోవింద సురేష్,కొయ్యడ మహేందర్,జానీ,పోలు తిరుపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు...

మనం

ఆదివారం | 27 ఏప్రిల్ | 2025

# అంగన్వాడి అమ్మఒడి పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన



ఎల్కతుర్తి (మనం న్యూస్ )ఏప్రిల్ 26: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం ఒకటో సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన సమక్షంలో ప్రీస్కూల్ వార్షికోత్సవం జరుపుకోవడమైనది అంగన్వాడి స్కూల్లో సిలబస్ పిల్లలకు టైం టేబుల్ చెప్పే కార్యక్రమాలు ఉంటాయి ప్రతినెల సిలబస్ సంభాషణ కథ ఆట పాట సృజనాత్మకత సంసిద్ధత చింత గింజలతో రంగులతో రాళ్లతో పూసలు గుచ్చడం అక్షరాలు నేర్చుకోవడం పాటలు నేర్చుకోవడం ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల మెదడు అభివృద్ధి చెంది కండరాల అభివృద్ధి ఆలోచన విధానం పెరుగుతుందని కాబట్టి పిల్లలకు చదువుతోపాటు ఈ నైపుణ్యాలను మెరుగుపరిచే విధానం పిల్లల్లో పెంపొందించడానికి అంగన్వాడి స్కూల్ ఉపయోగపడుతుంది ప్రతి నెల పిల్లల అభివృద్ధి పరిశీలన స్టార్స్ ఇస్తాము మూడు నెలలు ఆరు నెలలు వార్షికోత్సవ రోజున పిల్లల అభివృద్ధి పరిశీలన నైపుణ్యాలను పెంపొందించే ప్రోగ్రెసివ్ ఇస్తామని ప్రైవేట్ స్కూల్స్ కన్నా దీటుగా అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలను తీర్చిదిద్దుతామని అంగన్వాడీ ఉండగా ఫీజులు ఎందుకు దండగ అనే నినాదంతో మూడున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడికి పంపించాలని ప్రైవేట్ స్కూల్ వద్దు అంగన్వాడి ముద్దు అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన అంగన్వాడీ టీచర్ అంబాల విజయ ఐకెపి సీఏ బోనగిరి రమ తల్లులు రూప జమున సుకన్య అంబాలసుమలత పిట్టల లక్ష్మి జనగం తిరుపతమ్మ మంగ మరియా గౌతమి పిల్లలు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు మేం సైతం అంటున్న కల్లెడ గ్రామ ప్రజలు

- ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు



పర్వతగిరి, ఏప్రిల్ 26 ( మనం న్యూస్): పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో శనివారం మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కల్లెడ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ గ్రామ%శీ%లో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తాఫ్ అలీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసారు. ముఖ్య అతిధిగా మాజీ వైస్ ఎంపీపీ, పర్వతగిరి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు హాజరు అయినారు . రేపు జరగబోవు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సందర్భంగా గ్రామంలో గులాబీ జెండా ఎగర వేసుకొని 25 సంవత్సరాల సంబరాలు జరుపుకోని భారీగా జన సమీకరణం తో బయలుదేరుతున్న కల్లెడ గ్రామం. వరంగల్ లో జరగబోవు భారత రాష్ట్ర సమితి రజితోత్సవ సభను విజయవంతం చేద్దామని,రవాణా సౌకర్యం దిశా నిర్దేశం సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్. మాజీ సర్పంచ్ శోభ పరమేశ్వరరావు. సీనియర్ నాయకులు తక్కలపల్లి ఉపేందర్ రావు. చిరుత విజయ్. చిన్నపాక శ్రీకాంత్. పిట్టల రాజు. పసునూరి వినీస్.నీలం రవి.దొంతర బోయిన రాకేష్. ముదురుకోళ్ల రాజు. యాసారపు సురేష్. దొమ్మటి రాజు. చిరుత రాజు. నక్క కొమురయ్య. నక్క రాములు. చిన్నపాక వెంకటయ్య. తక్కలపల్లి సారయ్య. తదితరులు పాల్గొన్నారు

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ మే 2, న జరుగు సన్మాన కార్యక్రమం విజయవంతం చేయాలి.



ధర్మసాగర్ ఏప్రిల్ 26 (మనం న్యూస్) : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ విభాగాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల అలుపెరగని సామాజిక ఉద్యమ నిర్మాతగా వర్గీకరణ విజయ ఫలాలు జాతికి అందించి చిరస్మరణీయుడిగా నిలిచిన పీడిత వర్గాల ఆత్మగౌరవ, హక్కుల ఉద్యమ ప్రతీక మందకృష్ణ మాదిగ కి దేశ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు రావడం, అలాగే మూడు దశాబ్దాల ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ నెరవేరడంతో ఆ మహనీయున్ని మే నెల 2వ వారంలో స్టేషన్ గణపూర్ లో జరుగు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా సత్కరించుకొని జాతి చైతన్య స్ఫూర్తిని ఆ సభతో పొందాలని అన్నారు. ధర్మసాగర్ మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని, ప్రతి హృదయాన్ని తట్టి లేపేలా అన్ని రాజకీయ పక్షాలను మాదిగ జాతి నాయకులను, ఉద్యమ సంఘాలను ఏకం చేసి ఐక్యంగా ఆ సన్మాన సభ విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు. జాతి అధినేతకు అన్ని పక్షాలు ఏకమై ఘన సన్మానం చేసేలా మన అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకునేలా శ్రమించాలని జాతి చైతన్యం మీదనే మన వర్గాల భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని అందుకు అందరిని కలుపుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు పాల్గొన్నారు.

# భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని

**-జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ**




మల్హార్ మనం న్యూస్ ఏప్రిల్ 26 :మల్హార్ మండలం కొయ్యూరు రైతువేదికలో జరిగిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చట్టం యొక్క ప్రాధాన్యతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూముల హక్కులు కల్పనకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో అనేక సమస్యలకు పరిష్కారం కాకుండా పెండింగ్ ఉన్నాయని, కానీ అలాంటి అన్ని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ లో ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్ పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం భూ రికార్డులను అప్డేట్ చేస్తామన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు అందచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసర మైతే ఉచిత న్యాయ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ స్టడీ క్రింద రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే నెలలో మన జిల్లా నుండి ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

## -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఖానాపురం ఏప్రిల్ 26 ( మనం న్యూస్ ) : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే తీరును ఖానాపురం మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు, అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పక్కాగా అర్హులకు అందేలా చూడాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి అనుమతుల కోసం ప్రభుత్వానికి పంపాలని, మంజూరు జాబితా వచ్చిన తరువాత ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకోవచ్చునన్నారు.జిల్లాలో 1500 ఇండ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అందులో బెస్ మెంట్ లేవల్ పూర్తయిన 49మంది లబ్ధిదారులకు మొదటివిడత బిల్లు రూ లక్ష చెల్లించడంఅజరిగిందన్నారు.ఇంటి నిర్మాణానికి అర్థికంగా వెసులుబాటు కోసం సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుంచి లక్షరూపాయలు రుణం పొందవచ్చునన్నారు. బెస్ మెంట్ లెవల్ బిల్లు రాగానే తిరిగి అప్పు చెల్లించవచ్చునని తెలిపారు. అనంతరం ఖానాపురం మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ భవనంలోని అంగన్ వాడీ కేంద్రం-5 ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అంగన్ వాడి పిల్లలకు పౌష్టికాహారం సరైన మోతాదులో ఇస్తున్నారా పాలు , గ్రుడ్లు ఉన్నాయా వంటి వివరాలను తెలుసుకున్నారు.రికార్డులను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రానికి అవసరమైన వసతులను కల్పించాలని



అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు , ఖానాపురం తహశీల్దార్ కిరణ్ కుమార్ ,ఎంపిడివో సునిల్ కుమార్ ,ఇంజనీరింగ్ అధికారులు , డీడబ్ల్యువో అధికారి ,రెవిన్యూ అధికారులు స్వామి ,బైరబోయిన ఐలేష్ ,అర్శాల స్వామి , మాచర్ల గోవర్ధన్ ,రవీందర్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రకటించి దళితులను మోసం చేశారు బీసీ ల ను మోసం చేస్తే బీసీ సంఘాలు బీసీ కుల సంఘాలు అందరూ ఒకటే బి ఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్తాం బి ఆర్ఎస్ పార్టీ స్థాపించిన నుండి ఇప్పటివరకు అగ్రకులాలో ఉంది రేపు జరిగే పార్టీ సమావేశంలో స్థానిక సంస్థలో 42 శాతం ఇస్తానని స్పష్టమైన వైఖరి ప్రకటించాలి కాంగ్రెస్ పార్టీ జనగణలో కులగన చేసి స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని స్పష్టమైన వైఖరి ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బీసీని నియమించారు

# పర్వతగిరి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




పర్వతగిరి, ఏప్రిల్ (మనం న్యూస్): పర్వతగిరి మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ సెంటర్లో పర్వతగిరి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాశ్మీర్ పహల్ గావ్ లో భారతీయ పౌరులపై ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మతోన్మాదులు పర్యాటకులను కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశంపై సంఘీభావం ప్రకటించడం పట్ల భారతదేశం శాంతి యుత వాతావరణంలో ప్రజలను. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షించి మరొక సారి ఇలాంటి దాడులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ భూక్యా విజేందర్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలపల్లి గంగాధర్ రావు, మల్లికార్జున్, రవీందర్, వెంకన్న, కనుకరాజ్, భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్, భూక్య సురేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నపెల్లి శ్రావణ్, సంకినేని సునీల్, జంగా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ

- **రజతోత్సవ సభతో అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు.**
- **బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.**

రాయపర్తి, ఏప్రిల్ 26(మనం న్యూస్): ప్రపంచం గర్వించేలా ఎల్కతుర్తి లో ఈ నెల 27 న 25 వసంతాల రజతోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందనీ,సభకు బి ఆర్ ఎస్ శ్రేణులు చీమల దండుల భారీగా తరలి రావాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రజతోత్సవ సభకు తరలి రావాలని కోరుతూ శనివారం మండలంలోని మైలారం గ్రామం నుండి బైక్ , కారు ర్యాలి ప్రారంభించి మండలంలోని అన్ని గ్రామాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రజతోత్సవ సభ తో అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు పుడుతోందని అన్నారు.రాష్ట్రంలో నియంత పాలనా కొనసాగుతుందని అన్నారు.అనాతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని,ప్రస్తుతం ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. కని విని ఎరుగని రీతిలో రజతోత్సవ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు,రైతులు,మహిళలు స్వచ్ఛందంగా తరలి వచ్చి జయప్రదం చేయాలని అన్నారు. ఈ సభతో



రాష్ట్రంలో పెను మార్పులు భవించబోతున్నాయని అన్నారు.త్వరలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,పూస మధు, తాళ్ళపల్లి సంతోష్ గౌడ్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,గారె నర్సయ్య,ఐత రా%శీ%చందర్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి,అమ్మి రెడ్డి,వంగాల నర్సయ్య,చందు రాము యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పశువైద్య అధికారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్26 (మనం న్యూస్) : జిల్లా కలెక్టరేట్ లో శనివారం ప్రపంచ పశు వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి తో పాటు సంయుక్త సంచాలకులు పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మీ సేవలు అమూల్యమైనవి "పశు సంపద దేశానికి వెన్నెముక లాంటిదని, పశుసంక్షేమ అభివృద్ధిలో పశువైద్యుల పాత్ర అనన్యసామాన్యం - మీ సేవలు అపూర్వం మన్నారు. పశుసంక్షేమం కోసం మీరు చేస్తున్న కృషికి చాలా గొప్పదని,మూగ జీవులకు సేవా చేయడం లో మీకున్న సమ-యస్ఫూర్తి గొప్పదని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పశువులకు ఉపయోగపడే శాస్త్రాన్ని చదివి మూగ జీవులకు సేవ చేసే అవకాశం మీకు లభించడం దానిని మీరు వృత్తి పరంగా కాకుండా సహృదయంతో వృత్తి ధర్మాన్ని పాటించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి శాలువాతో సత్కరించి మెమెంటో జ్ఞాపిక ను ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో మామునూర్ వెటర్నరీ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.వంశీ కృష్ణ,డాక్టర్. బాలోజీ,డా//. బి. ఎన్.రెడ్డి డా//.వెంకటేశ్వర్లు జిల్లాలోని వెటర్నరీ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సభలు సమావేశాలతో ప్రజలను మోసగించడమే కేసీఆర్ నైజం

- యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, ఎర్రోళ్ల చైతన్య
- యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ, సుమన్ గౌడ్

ఎల్కతుర్తి( మనం న్యూస్) ఏప్రిల్ 26: తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోయిన తర్వాత మతిస్థిమితం లేకుండా వ్యవహరిస్తూ ఒకపక్క ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిష్టాత్మక నిర్ణయాలకు అడ్డుపడుతూ తెలంగాణ వ్యతిరేకులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ పేర్లతో హంగామా సృష్టిస్తున్నారు, ఇదంతా రాజకీయా లబ్ది కోసమే ఉనికి కాపాడుకోవడం కోసం వ్యక్తిగత స్వప్రాజనాల కోసమే ఈ రజతోత్సవాలు తప్ప ప్రజలకు గాని తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి లాభం చేయకూడదని తెలంగాణ ప్రజలు నిర్మించిన ఉద్యమంలో ఎన్నో పోరాటాల ఫలితం ఎందరో త్యాగ ధనుల కృషి విద్యార్థులు యువకులు మేధావులు సకలజనులు ఉద్యమించి తెచ్చిన తెలంగాణలో కెసిఆర్ కు తెలంగాణ ప్రజలు అధికారం ఇస్తే తెలంగాణ అమరవీరులను విస్మరించి యావత్తు తెలంగాణ ప్రజలను గాలికి వదిలేసి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు కెసిఆర్ కుటుంబం ఇంటిల్లిపాది అధికారాన్ని అను భవించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని నేను రాష్ట్రానికి కాపల కుక్కలాగా ఉంటానని చెప్పి దళితులను మోసం చేశాడు. దళితులకు మూడు ఎకరాల భూమి, పంపిణీ చేయడంలో బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైంది రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు అమలు చేయలేక దళిత సమాజాన్ని నిరాశపరిచారు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు పదేళ్లపాటు ఎదురు చూసి నిరాశకు గురైనారు, ఈరోజు అధికార దాహం కోసం ప్రజలను



మళ్లీ మభ్యపెట్టడానికి 25వ రజతోత్సవ సభ పేరుతో ప్రజల్ని మోసం చేయడానికి కెసిఆర్ మళ్లీ వస్తున్నాడు. రాష్ట్రమంతట ఎన్ని సభలు పెట్టినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు మరో 20 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది. ఇది ప్రజా ప్రభుత్వ%శీ%. హుస్నాబాద్ గడ్డ ఎప్పటికీ కాంగ్రెస్ కంచుకోట ఇక్కడ మీరు ఎన్ని సభలు పెట్టిన ఎగిరేది కాంగ్రెస్ జెండా నే, హుస్నాబాద్ బాదుషా, పొన్నం ప్రభాకర్ గౌడ్. కేసీఆర్ కుటుంబం పోటీ చేసిన ఇక్కడ గెలిచేది కాంగ్రెస్ పార్టీయే. అని అన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, జక్కిడి శివ చరణ్ రెడ్డి పై తప్పుడు అసత్య ఆరోపణలు చేస్తున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వెంటనే క్షమాపణలు చెప్పాలి. లేకపోతే యూత్ కాంగ్రెస్ నాయకులు మీ బిఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరుగనియమని యూత్ కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తున్నాము. యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, ఎర్రోళ్ల చైతన్య. యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ. సుమన్ గౌడ్.

# పెహల్గాం మృతులకు జర్నలిస్టుల నివాళులు

- అమాయకులపై దాడి మానవత్వాన్ని మంటగలిపింది
- ఎస్పై గాజుల మురళీధర్ రాజ్

మనం న్యూస్ / కేసముద్రం : కాశ్మీర్ లోని పెహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కేసముద్రం మున్సిపాలిటీ లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ వెలిగించి మౌనం పాటించారు. పెహల్గాంలో టెర్రర్ అటాక్ ను ఖండిస్తూ మార్కెట్ ముందు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఉగ్రదాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ... అమాయకులపై దాడి మానవత్వాన్ని మంటగలిపిందని, శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులకు పాల్పడడం అభివృద్ధికి తిలోదకంగా మారుతుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టు సత్యనారాయణ మాట్లాడుతూ... పర్యాటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని జరిగిన ఉగ్రవాద దాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. కుటుంబ సమేతంగా విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు అనంతరం అమరులైన మృతుల కుటుంబాలకు జర్నలిస్టులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజు యాదవ్, జర్నలిస్టులు గాజుల రవి,పి.రవిచంద్ర,శీలం దామోదర్,వేల్పుల రేవంత్,గంధసిరి యాకన్న,సోమారపు శ్రీరాములు,జన్ను శ్రీనివాస్, మిట్ట గడుపుల మహేందర్, చంద్రగిరి వంశీకృష్ణ లు పాల్గొనగా ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు మద్దతు తెలిపారు.



# ఎమ్మెల్యే పై అనుచిత వాఖ్యలు చేసిన వారిపై తక్షణమే చర్య తీయనుకోవాలి

- సొంత నిధులతో అభివృద్ధి పనులు చేసిన ఏకైక నాయకుడు.
- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కి ప్రతిపక్ష పార్టీ లు ఇచ్చే గౌరవం ఇదేనా?
- బి ఆర్ యస్ నాయకుని వ్యంగ్య చేష్టలకి సభ్యసమాజం చీదరించుకుంటుంది.
- మాదిగ జె ఏ సి రాష్ట్ర నాయకులు పసునూరి మురళి.



వర్ధన్నపేట, ఏప్రిల్ 26,(మనం ప్రతినిధి): వర్ధన్నపేట అభివృద్ధి ప్రధాత అలుపెరుగని ప్రజాసేవకుడు నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు. ఆపదనగానే అక్కున చేర్చుకుని ఎటువంటి సమస్యలైనా పరిష్కరించే నాయకున్ని సోషల్ మీడియా పరంగా బి ఆర్ యస్ పార్టీ నాయకుడు రాకేష్ నాయక్ చేసిన అనుచిత వాఖ్యలని వెంటనే వెనక్కి తీయనుకోవాలని,లేని యెడల తీవ్ర మూల్యం చెల్లిచుకోక తప్పదని మాదిగ జె ఏ సి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద మీడియా సమావేశంలో హెచ్చరించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ, కే ఆర్ నాగరాజు స్వరాష్ట్రీయుడు కాదనడం రాకేష్ మూరత్వానికి ప్రతీక అని, నక్కసెల్లెల్లని మట్టునపెట్టాడని, అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తన వృత్తి ధర్మం పాటించి పై అధికారుల మన్ననలు పొంది ఎన్నో అవార్డ్ లు సాధించిన ఘనత కే ఆర్ నాగరాజు కి మాత్రమే దక్కిందని, అందుకే బి ఆర్ యస్ ప్రభుత్వం సైతం అరుదైన గౌరవం ఇచ్చి ప్రసంసించిన రోజులు మరువద్దని, అన్నారు. నియోజకవర్గం లో ప్రజా సేవయే ముఖ్య ఉద్దేశంగా ఎమ్మెల్యే గా నామినేషన్ వేసిన నాటినుండి ఊరు ఊరు వాడ వాడ తిరుగుతూ, ప్రజా సమస్యలు తెలుసుకుని మీకు అన్ని విధాలుగా అండగా నేనుంటానని హామీ ఇచ్చి ప్రజల పక్షాన నిలవగా ధీవించిన నియోజకవర్గ ప్రజలు అఖండ నీరాజనాలు పలికి విజయాన్ని అందించారన్నారు. ఇదే నియోజకవర్గం లో రెండు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించి రాష్ట్రంలో ఒకసారి 90వేల మెజారిటీ, మరోసారి 90వేల పై చిలుకు మెజారిటీ సాధించిన వ్యక్తి పై ప్రజాశిస్సులతో ఎవరు ఊహించని అత్యధిక మెజారిటీ సాధించిన ఘనత ఎమ్మెల్యే కి మాత్రమే సాధ్యమైందని, అన్నారు. నమ్ముకున్న నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎటువంటి నిధులు ప్రకటించకున్నా స్వయాన సొంత నిధులతో వర్ధన్నపేట చెక్ డ్యాం, బండౌతపురం నుండి కొనారెడ్డి చెరువు వరకు సొంతంగా పూడిక తీత తీయించి, కష్టకాలంలో ఉన్న రైతులకి సకాలంలో నీరందించిన సహృదయుడు ఎమ్మెల్యే అని,అంతే కాకుండా నియోజకవర్గం లోని ఊర్లలో మరెన్నో పనులు చేసిన ఎమ్మెల్యే నాగరాజుని,ఇలా ఎన్నో ప్రజా అవసరాల పనులు చేయించిన మంచి మనసున్న మహనీయున్ని పట్టుకుని, చెప్పరాని కారు కూతలు కూసిన బి ఆర్ యస్ నాయకుని పై తక్షణమే కఠిన చర్యలు తీయనుకోవాలని పసునూరి మురళి మీడియా ముఖంగా తెలియజేశారు. రాకేష్ ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వాఖ్యలని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని యెడల నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మాదిగ జె ఏ సి రాష్ట్ర నాయకులు పసునూరి మురళి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మురళి వెంట డి ఎస్ యస్ యస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి, ఎమ్ ఆర్ పి యస్ నాయకులు పసునూరి కృష్ణ, సంకేత్, సాయిలు, రాములు, కొండేటి శ్రీకాంత్ కొండేటి అశోక్,ఆరెల్లి అయ్యప్ప. బరిగెల హరీష్,నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ రావు

## భారీ బహిరంగ సభలు జరిపిన ఘనత బి ఆర్ ఎస్ కు ఉంది.



ఎల్కతుర్తి (మనం న్యూస్) ఏప్రిల్ 26: మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ అతిపెద్ద సభలకు వరంగల్ వేదిక అయ్యింది. కేసీఆర్ ఇక్కడే రజతోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు తరలి వస్తున్నారు. ఎడ్ల బండ్లు, వాహనాలు, సైకిల్, పాదయాత్రగా తరలి వస్తున్నారు. కేసీఆర్ ని చూడాలి, కేసీఆర్ ప్రసంగం వినాలి అని వస్తున్నారు. బిఆర్ఎస్ రజతోత్సవం తెలంగాణ ప్రజలకు పండుగ రోజు బి ఆర్ ఎస్ ఎంటే తెలంగాణ, తెలంగాణ అంటే బిఆర్ఎస్. సమైక్య రాష్ట్రంలో కరువు కాటకాలకు నిలయం ఈ ప్రాంతం. ఆత్మహత్యల తెలంగాణను అన్నపూర్ణగా మార్చిండి కేసీఆర్. వలసలు వాపస్ తెచ్చి దేశానికి ఆదర్శంగా నిలిపిండు తెలంగాణ ఆత్మగౌరవ భావుటాను ఎగరేసిన ఘనత బిఆర్ఆర్. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసం కష్టపడి పని చేశాము ప్రజలకు ఏ కష్టం వచ్చినా బిఆర్ఎస్, కెసిఆర్ వైపే చూస్తున్నారు. ఏడాదిన్నర కాలంలో పాలు, నీళ్ల తేడా తెలిసింది కొత్త పథకాలు లేవు, ఉన్న పథకాలు బంద్. స్కాలర్ షిప్స్ బంద్, బతుకమ్మ చీరెలు బంద్, కేసీఆర్ కిట్టు బంద్ కాంగ్రెస్ శృతి లేని గతి లేని ప్రభుత్వమయింది. మేము సంపద పెంచాము పేదలకు పంచాము. కాంగ్రెస్ వచ్చాక అన్ని రకాల ఆదాయాలు తగ్గాయి. పాలన వైఫల్యం వల్ల నేడు రాష్ట్ర ప్రగతి కుంటు పడింది. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవు. దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి రుణమాఫీ అమలు చేయలేదు. అసెంబ్లీలో మాట చెప్పి తప్పిన చరిత్ర రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రైతులు కేసీఆర్ వైపు చూస్తున్నారు. రైతు రాజ్యం అంటే బిఆర్ఎస్ పాలన. ప్రపంచంలో ఎక్కడా కూడా రైతుల ఖాతాల్లో నగదు వేసిన ప్రభుత్వం మరొకటి లేదు రుణమాఫీ బందు, రైతుబంధు బందు, సాగునీళ్ళు కాదు తాగునీళ్లు కూడా లేవు. దేవాదుల రిపేర్లు చేయకుండా లక్షల ఎకరాల్లో పంట ఎండబెట్టింది కాంగ్రెస్ సమ్మక్క సాగర్ కట్టినమ్, ఆరు ఏడు కోట్లు ఇవ్వక 6,7 వందల కోట్ల పంట ఎండబెట్టింది. కృష్ణాలో నీళ్లున్నా కూడా పంటలు ఎండ బెట్టిన చరిత్ర కాంగ్రెస్ ది. నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ లలో నీళ్లు సకాలంలో వాడటం లేక, పంటలు ఎండబెట్టింది. రైతుల కోసం కృష్ణా, గోదావరి పై ప్రాజెక్టులు పూర్తి చేసి నీళ్లు ఇచ్చింది బి ఆర్ ఎస్ రాష్ట్రవ్యాప్తంగా అంచనాలకు మించిన జనం వస్తారని సమాచారంపెద్ద సంఖ్యలో ఎవరికి వాళ్లుగా స్వచ్ఛంగా తరలివస్తున్నారు. కెసిఆర్ ఏం మాట్లాడుతారో వినాలనే ఉత్సాహం కాంగ్రెస్ నాయకులకే ఎక్కువగా ఉంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది ముమ్మాటికి బిఆర్ఎస్ ప్రభుత్వమే. ఉద్యమకారులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, రైతులు, విద్యార్థులు అందరూ రేపు జరగబోయే సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిస్తున్నాం. ట్రాఫిక్ జామ్ చేసి సభకు అంతరాయం కలిగించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది కాబట్టి వాలంటీర్లు సమన్వయంతో ఉండాలి. అవసరం అయితే అందరం ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవాలి. కేసీఆర్ తోనే తెలంగాణ సాధ్యమైతదని నమ్మిన జయశంకర్ సార్ ది వరంగల్. వరంగల్ ప్రజలు ఎప్పుడూ బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నారు, స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు అందరూ సహకరించాలని కోరుతున్నాం. రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాల నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు నిర్వహిస్తున్న సభ ఇది. సభ విజయవంతంగా జరిగేందుకు అందరూ ఆశీర్వదించాలని కోరుతున్నాం. అంచనాలకు మించిన జనం రాబోతున్నారు. ప్రభుత్వము, పోలీసులు కుట్ర చేసే అవకాశం ఉంది కాబట్టి అందరూ జాగ్రత్తలు పాటించాలి ఓపికతో, స్వీయ క్రమశిక్షణ, సమన్వయంతో ముందుకు వెళ్లాలి. సభను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఏదేమైనా, ప్రపంచం తలకిందులైనా ప్రతి ఒక్కరూ సభకు చేరుకోవాల్సిందే కెసిఆర్ ప్రసంగం వినాల్సిందే. మరోసారి మన ప్రభుత్వం రావాలి, కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రతిన భూనుదాము.

# నీళ్లు నిధులు నియామకాలు ఎటుపాయే బి ఆర్ ఎస్ రజతోత్సవం ఎవరి కోసం

- పత్రికా పరంగా సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలి టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి



ఎల్కతుర్తి (మనం న్యూస్) ఏప్రిల్ 26: 1. దళితున్ని ముఖ్యమంత్రి ని చేస్తానని అధికారంలోకి వచ్చి దళితులను మోసం చేయలేదా తెలంగాణకు కాపలా కుక్కలా ఉంటానని గొంగళి పురుగునైన సైతం ముద్దాడుతానని తెలంగాణ ప్రజలను పురుగుల కన్నా హీనంగా చూసింది నువ్వు కాదా 2. దళితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టించినందుకా. దళితులకు 3 ఎకరాల భూమి ఇచ్చినందుకా 3 గిరిజనులకు 3 ఎకరాల భూమి ఇచ్చినందుకా గిరిజనులపై దాడులు చేయించినందు కా 4 నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని చెప్పేందుకా 5. ముస్లీం లకు 12 శాతం రిజర్వేషన్లు ఇచ్చినందుకా 6. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చినందుకా. 7. తెలంగాణ యువతకు కాకుండా తన కుటుంబంలో అందరికి కొలువులు ఇచ్చినామని చెప్పేందుకా. 8. ప్రగతి భవన్ కి ఎవరిని రానియకుండా ప్రజలను కలవకుండా పాలించినందుకా న్యాయమైన హక్కులు కల్పించినమని అడిగిన ఉద్యమకారులను జైల్లో పెట్టింది నువ్వు కాదా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరులకు వారి కుటుంబాలకు న్యాయం చేసావనా తెలంగాణ అమరుల శవాల పునాదులపై రాజకీయ నిర్మాణం చేసుకో విలాసవంతమైన జీవితం అనుభవించింది మీరు కాదా 9. నేరేళ్ళ లో దళిత యువకులను చిత్ర హింసలు పెట్టినందుకా 10. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి జైలుకు పంపినందుకా 11. తెలంగాణలో మహిళల మీద దాడులు జరుగుతుంటే మౌనంగా ఉన్నందుకా 12. బి ఆర్ ఎస్ నాయకుల వారసులు మహిళల మీద దాడులు చేస్తే కాపాడినందుకా 13 ఇసుక దందా చేసి వేల కోట్లు కాజేసినందుకా 14. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధి పేరుతో కట్టుకున్న భార్యల పుస్తెలు అమ్మి బిల్లులు రాక అప్పుల బాధ తట్టుకోలేక ఉరి వేసుకుని చనిపోయిన వాళ్ళే కాకుండా కూలీలుగా మారి కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్న వాళ్లు ఎందరో నీకు తెలియదా 15 సర్పంచులకు ప్రజా ప్రతినిధులకు బిల్లులు ఎగ్గొట్ట లేదా 16. గ్రూప్ 1 పరీక్ష నిర్వహించావా 17. డి ఎస్ సి ద్వారా టీచర్ల కొలువులు ఇవ్వ లేదు కదా18. ఇంటర్ విద్యార్థులు 20 మందిని పొట్టన పెట్టుకున్నావు 19. పదవ తరగతి పరీక్ష పత్రాలు లీక్ చేయలేదా 20. ప్రభుత్వ కొలువల ప్రశ్నా పత్రాలు లీక్ చేసినందుకా 21. మిషన్ భగీరథ ద్వారా దోచుకున్నది సరిపోలేదా 22. కాళేశ్వరం మేడిగడ్డ పేరిట లక్ష కోట్లు దోచుకున్నది అబద్దమా 23. ధరణి పేరిట భూములు తమ అనుచరుల పేరు మీద పట్టాలు చేసుకొని పేద ప్రజలను ఆగం చేసింది నిజం కాదా కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇచ్చిన భూములను లాక్కున్నది మీకు కాదా 24. కల్వకుంట్ల కవిత లిక్కర్ కుంభకోణం చేసి వందల కోట్లు దోచుకోలేదా 25. ఈ కార్ రేస్ ద్వారా కేటీఆర్ ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టించ లేదా

26. అధికారం అడ్డంపెట్టుకుని అందరి ఫోన్ లు ట్యాపింగ్ చేసినందుకా 27. డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ మాఫియాను పెంచి పోషించినందుకా 28. ఎస్సీ కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టించినందుకా ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదంటూ వర్గీకరణకు అనుకూలమైన కమిషన్లను పక్కకు పెట్టి ఎస్సీలకు అన్యాయం చేసింది నిజం కాదా కృష్ణ మాదిగ నీ పని అయిపోయిందని నీ వల్ల సాధ్యం కాదని హేళన చేసి ప్రగతి భవన్ లో అపాయింట్మెంట్ ఇయ్యండి నువ్వు కాదా ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ కు అపాయింట్మెంట్ కోసం ఎర్రటి మండు టెండ లో నిలబెట్టింది నీ ప్రభుత్వం కాదా 29. కారణాలు తెలుపకుండా దళిత ఉప ముఖ్యమంత్రి రాజయ్య ను బర్తరఫ్ చేయలేదా 30. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ముక్కలు చేసి మురికి కాలువలో పడేసి అగౌరవపరిచి కొత్త రాజ్యాంగం రాయాలంటే భారత రాజ్యాంగం రద్దు చేయాలని అన్నది నువ్వు కాదా రాజ్యాంగం విషయంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా విలేకరులను హేళన చేసింది నువ్వే కదా 9 సంవత్సరాల ఆరు నెలలు అధికారంలో ఉండి మహనీయుడు ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయకుండా అవమానపరచలేద 31. ప్రభుత్వ ఉద్యోగులకు 15 వ తారీకు తరువాత జీతాలు ఇవ్వకుండా ఉద్యోగుల కుటుంబాలతో చెలగాటమాడి ఆర్టీసీని ప్రైవేటు పరం చేద్దామని పన్నాగాలు పన్నింది నువ్వే కాదా 32. మిషన్ కాకతీయ పేరిట కుటుంబాలు లేని సర్కారు తుమ్మలకు నల్లాలు బిగించి నీరు అందిస్తున్నామని అధికారులకు కమిషన్ నుంచి బిల్లులు మంజూరు చేసుకుని కుతికలదాకా మింగింది మీరే కదా 33. తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏండ్లు అధికారంలో ఉండి నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా అందరూ ధనవంతులే అని కుటుంబాల్లో చిచ్చుపెట్టి 10 సంవత్సరాలు నిండకుండా సంబరాలు చేసుకున్నది నువ్వు కాదా 34. తెలంగాణ మలిదశ ఉద్యమకారులను నట్టేట ముంచిన మాట వాస్తవం కాదా పదేళ్ళు అధికారంలో ఉండి ఏం సాధించామని గొప్పలు చెప్పుకోవడానికి మీ రజతోత్సవం అసలు టిఆర్ఎస్ పార్టీ ని బి ఆర్ ఎస్ గా మార్చి 3 ఏళ్లు అలాంటప్పుడు 3వ సంవత్సరం కావాలి కానీ టి ఆర్ ఎస్ పార్టీ 22 ఏళ్ళు కలిపి 25 ఏళ్ళు అంటే నీ అహంకారానికి నిదర్శనం కాదా యావత్ తెలంగాణ సమాజం ఆలోచిస్తుంది ఫామ్ హౌస్ లో ఉండి అసెంబ్లీ కి రాని ప్రతి పక్ష నాయకుడు కేసీఆర్, ఆయన కొడుకు పిట్టల దొర కేటీఆర్, ఏతుల హరీష్ రావు తుపాకీ రాముడు తెలంగాణ 4 కోట్ల ప్రజలు మేలుకోండి

దొరల గడీల పాలనా నుండి విముక్తి పొంది 18 నెలలు తెలంగాణ ప్రజలు ప్రశాంతంగా ఇందిరమ్మ రాజ్యంలో జీవిస్తున్నారు18 నెలల కాంగ్రెస్ పాలనా కావాల10 సంవత్సరాల దొరల పాలనా కావాల నిర్ణయం మీ చేతుల్లో ఉంది ఆలోచన చేయాలా

మేలుకోండి సమాధానాలు చెప్పి సభ జరుపుకోవాలని డిమాండ్ చేస్తున్నాం